దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం , 30 - 12 -2025

## ఘనంగా ప్రపంచ మాదిగల దినోత్సవ వేడుకలు





**తొలి సమయం పాల్వంచ, డిసెంబర్ 29:**
ప్రపంచ మాదిగల దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో బి.ఆర్. అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ల వారసుల ఐక్యవేదిక వ్యవస్థాపకులు వానపాకుల రాంబాబు అధ్వరములో "2కే రన్" పాల్వంచ పట్టణ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు "2కే రన్ కొనసాగినది. మాదిగ సోదరీ సోదరులకు ప్రపంచ మాదిగల దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఈయొక్క ప్రపంచ మాదిగల దినోత్సవం గురించి వానపాకుల రాంబాబు మాట్లాడుతూ ముందు ముందు మరెన్నో కార్యక్రమాల్లో ప్రతి ఒక్క మాదిగ మాదిగ సోదరులు పాలుపంచుకోవాలని ప్రతి ప్రోగ్రా%శీ%ని విజయవంతం చేయగలరని ఈరోజు పాల్వంచ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ రామ్ ల వారసుల ఐక్యవేదిక పాల్వంచ కమిటీలను ఎన్ను కోవడం జరిగింది పాల్వంచ టౌన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది మహిళా సమైక్య పాల్వంచ టౌన్ అధ్యక్షురాలుగా అనపర్తి పుష్ప , టౌన్ సెక్రటరీగా ఆర్.ఎంపి. అమరావతి , పాల్వంచ టౌన్ అధ్యక్షులుగా గంగాధరి సురేందర్, పాల్వంచ సెక్రటరీ గా శివాటి మల్లేష్ , పాల్వంచ టౌన్ ఉపాధ్యక్షులుగా మెంతిని సమ్మయ్య , పాల్వంచ టౌన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా ఆర్.ఎంపీ. నాగరాజు నియమిస్తూ వ్యవస్థాపకులు వానపాకుల రాంబాబు వీరికి బాధ్యతలను వారి వారికి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి యాకయ్య ,గద్దల బాబు, మెంతిని సమ్మయ్య, గంగాపురి సురేందర్, శివాటి శివ, ఇరుగు రాజు, గుడేల్లి కృష్ణ , ఆర్ఎం పుల్ల నాగరాజు, కొరిపాటి కొండల్ , దామెర్ల నరసింహారావు, అనపర్తి పుష్ప ఆరెంపుల అమరావతి తదితరులు ఈయొక్క ప్రపంచ మాదిగల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుస్తకమే భవిష్యత్ ఆయుధం



### ప్రభుత్వ పాఠశాలలకు సర్పంచ్ భరోసా

**తొలిసమయం, కొత్తగూడ, డిసెంబర్ 29:**
కొత్తగూడ మండలం చెరువు ముందు తండ గ్రామ సర్పంచ్ ఈసం సరిత శోభన్ ఆధ్వర్యంలో గ్రామీణ విద్యాభివృద్ధికి మరో కీలక కార్యక్రమం చేపట్టారు. దోరవారివేంపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సర్పంచ్ స్వయంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా నిర్భయంగా విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, విద్యతోనే గ్రామం సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని మరింత బలపరుస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక కృష్ణ, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, అంగన్వాడి టీచర్ భారతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన కార్యక్రమం




**తొలి సమయం, శ్రీరంగాపూర్, డిసెంబర్ 29 :**
ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ సత్యం, అహింసతో దేనినైనా సాధించవచ్చు అని నిరూపించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన కలలుగన్న భారతదేశపు నిర్మించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని హితువు పలికారు. గ్రామీణ ప్రజలు అర్ధాకలితో అలమటిస్తున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆనాటి దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ నేతృత్వంలో చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని శ్రీకారం చుట్టారన్నారు. గ్రామీణ ప్రజలకు ఆర్థికంగా అండగా ఉంటుందని భావించి 2005లో గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపు దాల్చినది అన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు, నిరుపేదలకు ఆసరాగా నిలిచిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు సామాన్య ప్రజలకు ఇక్కట్లు కలుగుతున్నాయన్నారు. పేదల సంక్షేమం కోసం చేసే ప్రయత్నాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే. మరోవైపు బిజెపి ప్రభుత్వం ధనవంతులను పెంచి పోషిస్తుందన్నారు. దూరదృష్టితో ప్రజలకు సంక్షేమ అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.
రాజేంద్ర ప్రసాద్.మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పై కేంద్రం చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని పోతం అని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందన్న అహంకారంతో. కాంగ్రెస్ అధిష్టానంపై కుట్రలు చేస్తుందన్నారు ప్రజాస్వామ్యంలో కుట్టలు చేసే పన్నాగాలు




ఎప్పుడు నిలబడలేదని మొన్న జరిగిన అక్రమ కేసులను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అనంతరం బిజెపి హటావో దేశ్ బచావో అంటూ నినాదం చేస్తూ కూలీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ టీపీసీసీ బిసి విభాగం ఉపాధ్యక్షులు శ్రీరంగపూర్ గ్రామ సర్పంచ్ %వీ%.మద్దిలేటి, ఉప సర్పంచ్ ఖాజా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోక్కలయ్య,శ్రీరంగాపురం మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి.రాముడు వెంకటాపూర్ సింగిల్ విండ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ శ్రీరంగాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సోప్పరి రమేష్ మాజీ ఉపసర్పంచ్ మహేష్ గౌడు మాజీ వార్డ్ మెంబర్ గంగన్న టాపిక్ జావీద్ కుమ్మరి నాగన్న ఇమ్రాన్ ప్రవీణ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామీణ ఉపాధి కమిటీ మెంబర్స్ కూలి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.